క్లుప్తంగా

ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభం



దుర్గి: మే 13న జరగనున్న ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లోని బూత్ అధికారులు ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ఎన్నికల అధికారి, తహశీల్దార్ రజనీ కుమారి ఆదేశాల మేరకు ప్రారంభించారు. సోమవారం మండల పరిధిలోని 49 బూత్‌లకు అధికారులు ఏజెంట్ల సమక్షంలో ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటర్లు స్థానిక బూత్ అధికారులను సంప్రదించి ఓటరు స్లిప్పులను తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలని కోరారు.

దుర్గిలో కేంద్ర బలగాల కవాతు



దుర్గి: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన దుర్గిలో సోమవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కోటయ్య మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అశాంతి, అలజడులకు పాల్పడిన వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. గ్రామస్తులు, పౌరులు తమ ప్రాణాలను రక్షించడం ప్రథమ కర్తవ్యమని, కొందరి స్వార్థ బుద్ధితో గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తే వారిని అణచివేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పోలింగ్ బూత్‌లలో వెబ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి రక్షణ చర్యలను తీసుకున్నామన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

నేడు ముటుకూరు, నెహ్రూ నగర్ తండాల్లో ఎన్నికల ప్రచారం

దుర్గి: రానున్న ఎన్నికల సందర్భంగా మండలంలోని ముటుకూరు, నెహ్రూ నగర్ తండాల్లో మంగళవారం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాతృమూర్తి రాములమ్మ, సోదరి జవ్వాజి నాగమణి ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన షేక్ గౌస్

పిడుగురాళ్ల: మాచవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్ తనకు గుర్తింపు దక్కకపోవటంతో విసిగి వేసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, కాసు మహేష్‌రెడ్డి గురజాల నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని మెచ్చి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాసు మహేష్‌రెడ్డి షేక్ గౌస్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో తన అనుచరులను కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్పిస్తానని గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిశల అనిల్‌కుమార్, దాచేపల్లి గోపి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడుగా కాశీ విశ్వనాథం



కారెంపూడి: కారెంపూడికి చెందిన కిల్లా కాశీ విశ్వనాథం ని వైఎస్సార్‌సీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడుగా జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాశీతో పాటు పార్టీ నాయకులు వెంకటరామిరెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి జాన్‌పాల్‌నాయక్, వేముల లింగయ్య, మీరా పాల్గొన్నారు.

వాటర్ ఫ్రిజ్ బహూకరణ

వెల్దుర్తి: మండలంలోని కండ్లకుంట గ్రామీణ చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకుకు పిన్నెల్లి పెద ఈశ్వరరెడ్డి జ్ఞాపకార్థం వాటర్ ఫ్రిజ్ ను బహూకరించారు. బ్యాంకుకు వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఈ ఫ్రిజ్ విరాళంగా ఇవ్వనట్లు హనిమిరెడ్డి బావ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం బ్యాంకుకు వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారికి దాహార్తిని తీర్చేందుకు ఫ్రిజ్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నెల్లి హనిమిరెడ్డి, దగ్గుల నాగమణి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ నీరు అందిస్తాం

మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే



శిరిగిరిపాడులో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగు, సాగునీరందించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి. అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పల్నాటి ప్రాంత ప్రజల ఏడు దశాబ్దాల చిరకాలవాంఛ అయిన వరికపూడిసెల ఎత్తిపోతల పథకం కోసం అన్ని రకాల అనుమతులు తీసుకువచ్చామని, తామే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు. సోమవారం వారు ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. వరికపూడిసెల ఎత్తిపోతల నిర్మాణ పథకానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అటవీ, పర్యావరణ అనుమతులతో పాటు, అటవీ శాఖ వారికి 56 ఎకరాల రెవిన్యూ భూమిని అప్పచెప్పడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి చేసి మండల ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు. సీఎం జగన్ అన్నీ వర్గాలప్రజల అభివృద్ధి కోసం మ్యానిఫెస్టోను ప్రకటించారన్నారు. చేయగలిగిన పనులే చెప్పాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం కోసం గత ఐదేళ్ళలో రూ. 2.75 లక్షల కోట్లను సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థతో అన్ని రకాల సౌకర్యాలు తీసుకువచ్చారన్నారు. వలంటీర్ల ద్వారా అన్ని సంక్షేమ పథకాలను గడపల వద్దకే తీసుకెళ్ళి అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాజీ జెడ్పిటీసీ సభ్యుడు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు పిన్నెల్లి వెంకటరెడ్డి, శీలం సైదారెడ్డి, వజ్రాల మల్లయ్య, అంబటి వెంకటరమణ, బలిగొడుగుల శ్రీనివాసరావు, శివయ్య, మారబోయిన అచ్చయ్య, సీనియర్ నాయకులు పెమ్మారెడ్డి చలమారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు లింగాల రాఘవాచారి, చపారపు రమణారెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, సర్దార్ నాయక్, మంత్రు నాయక్, హనుమంతునాయక్ తదితరులున్నారు.



మిట్టమీదిపల్లెలో ఎన్నికల ప్రచారంలో అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిఆర్కే

జగన్ వైపు కన్నెత్తి చూసే దమ్ము చంద్రబాబుకు లేదు

– గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల 21 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: చంద్రబాబు నాయుడుకి సీఎం జగన్ మోహన్‌రెడ్డి వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొత్త పుష్పలత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. గడప గడపకు తిరుగుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనతోపాటు నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని కన్నెత్తి చూసే దమ్ము కూడా లేదని, చంద్రబాబునాయుడు నోటికి వచ్చినట్లు మాట్లాడటం, ఆయన ఎక్కడా అభివృద్ధి గురించి కానీ, ప్రజలకు మేలు చేస్తామని చెప్పే దమ్ము ధైర్యం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అందరికి అండగా ఉండి, వారందరి అభివృద్ధికి కోసం నవరత్నాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి పొందేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలే మాణిక్యరావు, భవనాశి యల్లారావు, కోడూరి ప్రసాద్, కౌన్సిలర్లు కొత్త పుష్పలత, అన్నెం పద్మావతి, అజ్మీర శారద, కొత్త తులసీ సౌజన్య, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పతంగి అమర్, చీదేళ్ల కృష్ణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మద్దాలి శివ, ఎండీ అలీం, షేక్ అక్బర్ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాలకు అండ..వైఎస్సార్‌సీపీ జెండా

ప్రభుత్వ విప్ పీఆర్కే మాతృమూర్తి రాములమ్మ



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పీఆర్కే మాతృమూర్తి రాములమ్మ

దుర్గి: మే 13న జరగనున్న ఎన్నికల్లో పేద వర్గాలకు, పెత్తందారీ వర్గాలకు ఎన్నికల యుద్ధం జరగనుందని, పేద వర్గాల జెండా అయిన వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాతృమూర్తి రాములమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దుర్గిలో కుమార్తె జ వ్వాజి నాగమణితో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలకగా ప్రతి గడపకు ఆమె వెళ్ళి సీఎం జగన్ చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. దుర్గిలో ప్రతి గడపను మాతృమూర్తి రాములమ్మ, నాగమణి వేర్వేరు వీధుల్లో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పిటీసీ శెట్టిపల్లి యలమంద, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, యార్డు డైరెక్టర్‌లు కపలవాయి సూర్యనారాయణ, చింతా నరసింహారావు, ఎంపీటీసీలు కటకం గోపాల్, సీతా గోవిందు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కటకం చిన వెంకటయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, పార్టీ యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, జంగా కొండలు, తోట మూర్తి, చింతా రామకృష్ణ, శెట్టిపల్లి కోటేశ్వరరావు, యకటీల శ్రీను, కర్నాటి సుబ్బారావు, మద్దికర ఆదిరెడ్డి, బాజీ యాదవ్, తోటకూర వెంకటేశ్వర్లు, కటకం గోపాల్, కోరె కొండలు, సర్పంచ్‌లు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

దాచేపల్లి: వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కందుల జాను అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ జాను మాట్లాడుతూ వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల గ్రామాల్లో బోర్లకు నీరు అందటం లేదని, దీని వలన గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తాయని చెప్పారు. తాగునీటికి ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో బోర్లను వేసి తాగునీరు అందించాలని, తాగునీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో తక్షణమే ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కరెంట్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని ఎంపీపీ జాను చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు మూలగొండ్ల కృష్ణకుమారి, ఎంపీడీవో వెంకటరమణ, సొసైటి అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, డిప్యూటి తహశీల్దార్ రాజు, ఈవోపీఆర్డీ జోషిరాజు పాల్గొన్నారు.

పేదల కోసమే జగనన్న మేనిఫెస్టో

డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్

దాచేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో పేదల సంక్షేమం, అభివృద్ధి స్పష్టంగా కన్పిస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, ప్రముఖ వైద్యుడు చింతలపూడి అశోక్‌కుమార్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఏలియంపేట కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన, చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ పేదలకు ఏది అవసరమో జగనన్న తెలిపారని, ఈ మేనిఫెస్టో పేదల కోసమేనని చెప్పారు. నవరత్నాల పథకాలతో పాటు ఇతర పథకాలు నిరుపేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేలా ఉన్నాయని, చంద్రబాబు, మాయకూటమి నాయకులు చెప్పే మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని తెలిపారు. బడుగుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంక్షేమ రథసారథి జగనన్నకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు, ఎంపీపీ కందుల జాను, పట్టణ అధ్యక్షుడు షేక్ సుభానీ, నాయకులు కొత్తపల్లి దావీద్, కొత్తపల్లి సాగర్, కొత్తపల్లి జార్జి, కొత్తపల్లి జాన్‌పాల్, చల్లగుండ్ల ఆదాం, తుడుం ప్రభుదాసు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 8 కుటుంబాలు చేరిక

ఏలియంపేట కాలనీకి చెందిన 8 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ నాయకులు దైద ఆనంద్‌బాబు, దైద పరమేశ్వరరావు, తరిమెళ్ల ఏసయ్య, చల్లగుండ్ల దానియేలు తదితరులు టీడీపీకి గుడ్‌బై చెప్పి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

మంచి చేసిన వారిని మళ్లీ ఆశీర్వదించండి

మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



పిడుగురాళ్ల: రాష్ట్రంలోని ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి మంచి చేశారని, వారిని మళ్లీ ఆశీర్వదించాలని మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. సోమవారం పట్టణంలోని 26వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మేలు చేసిందన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ సమస్య పరిష్కరించడంతో పాటు ప్రతి ఇంటికీ మంచినీరు అందించడం జరిగిందన్నారు. గతంలో తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టో అమలు చేయలేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నెం పద్మావతి, కొక్కెర శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల నాగిరెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి, ఏవీఎస్ రెడ్డి, అన్నెం బంగారురెడ్డి, వడ్డెగుండ సాంబయ్య, వెలిశల కృష్ణ, నారబోయిన సాంబయ్య, ముక్కాల పిచ్చయ్య, కారంపూడి నాగరాజు, మరియదాసు, ఎస్కే గౌస్, ఎస్కే మోహిదీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయాలి



రెంటచింతల: విద్యార్థులకు చిత్ర కళ, యోగ, నైతిక విలువలు, ఏకగ్రత నియంత్రణపై శిక్షణా తరగతులు నిర్వహించడం వల్ల వారిలో జ్ఞాపక శక్తి పెంపొందించడంతో పాటు వారిలో దాగిన సృజనాత్మక శక్తిని వెలికితీయాలని బ్రహ్మకుమారీస్ రాజయోగ శిక్షణా కేంద్రం సిస్టర్ బికే అనిత అన్నారు. సోమవారం స్థానిక స్టేట్ బ్యాంక్ వెనుక ఉన్న ఓం శాంతి భవన్‌లో తెనాలి రామకృష్ణ నేతృత్వంలో బ్రహ్మకుమారీస్ రాజయోగ శిక్షణా కేంద్రం వారు చిన్నారులకు నిర్వహిస్తున్న మెడిటేషన్, ఏకాగ్రత టెక్నిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్స్, విలువలపై 7 రోజుల శిబిరంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణా తరగతుల వల్ల చిన్నారులు ఏకాగ్రతపై నియంత్రణ సాధించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పవిత్రమైన మందిరంలో ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం సంతోషకర మన్నారు. శిక్షణా తరగతుల ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడిని తొలిగించుకోవచ్చని, మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల పూర్తి వివరాలకు 9849885248 సంప్రదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో 25 కుటుంబాలు చేరిక



దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డుకి చెందిన టీడీపీ, జనసేన నాయకులు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ, జనసేన పార్టీల నుంచి షేక్ షంషు, షేక్ జానీ, నూతి వెంకటరామయ్య, షేక్ బాజీ, సాగి వెంకటేశ్వర్లు, గుండా లక్ష్మయ్య, కేసానుపల్లిలో టీడీపీకి చెందిన వినుకొండ మోషే, మందా చిన్నబ్బాయి, వేల్పుల బాబు, దుర్గం దాసు, వినుకొండ దేవభిక్షం, మేడి నాగరాజు, మీసాల పేరయ్య, వినుకొండ లాజర్, డేగల ముత్తయ్య, పూచిక ఏసోబు తదితరులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు ముశ్యం వెంకటేశ్వర్లు, కొలా వెంకటరెడ్డి, వేముల శ్రీహరి, పల్లె వెంగళరెడ్డి, సయ్యద్ మౌలాలీ, ఉప్పల రామాంజీ, ఎర్రబ్బాయి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు

–వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అసత్యాలను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. టీడీపీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జిరాక్స్ కాపీలను మాత్రమే ప్రజలకు ఇస్తారని, ఒరిజనల్ ప్రభుత్వం వద్ద ఉంటుందని అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు. ఎవరైనా ఆస్తులు కొనుగోలు చేస్తే వారికే యాజమాన్య హక్కు కల్పించడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ప్రజలకు మేలు చేసిన పథకాలను మళ్లీ అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ భావిస్తుంటే రోజుకో మేనిఫెస్టో విడుదల చేస్తూ ప్రజలను మోసం చేసేలా టీడీపీ కుట్రలు పన్నుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణ సాధ్యమయ్యేలా, గత ఐదేళ్లల్లో సత్ఫలితాలు ఇచ్చిన మేనిఫెస్టోనే మళ్లీ అమలు చేస్తున్నారని, కానీ తెలుగుదేశం పార్టీ ఆచరణ సాధ్యం కాని మేనిఫెస్టోను విడుదల చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబడే జగన్ కావాలా, అబద్ధపు హామీలు చెప్పి ప్రజలను మోసం చేసే చంద్రబాబు కావాలో ప్రజలు నిర్ణయించాలన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో అలివి కానీ హామీలిచ్చి సంపద సృష్టిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ కామెర వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటీసీ వీరభద్రునిరామిరెడ్డి, కాకుమాను శివరాం, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, ఎండీ అలీం, పుల్లారావు యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన తెచ్చుకుందాం

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి

విజయపురిసౌత్: సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలిచిన జగనన్న పాలనను తిరిగి తెచ్చుకుందామని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి ఓటర్లను కోరారు. సోమవారం మాచర్ల మండలంలోని సుబ్బారెడ్డి పాలెం, బోధనంపాడు చెంచుకాలనీల్లో గడపగడపకు వెళ్ళి తన భర్త పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మాచర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎనలేని కృషి చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిన ఏకైక ప్రభుత్వం ఇదే అన్నారు. అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు పథకాలు అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, జెడ్పీటీసీ పెద్ద మల్లుస్వామి, వైస్ ఎంపీపీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, పార్టీ మండల నాయకుడు బూడిద శ్రీనివాసరావు, రెంటచింతల మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరిదేవి, నాగులవరం గ్రామ సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, అనంతరావమ్మ, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, నాయకులు గోగిరెడ్డి వెంకటరెడ్డి, పెరుమాళ్ళ వెంకట్రామయ్య, బూడిద సైదులు, గన్నెబోయిన బాలరాజు పాల్గొన్నారు.

మే 5 న గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్



గిరిజనులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్

విజయపురిసౌత్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం ఆధ్వర్యంలో మే 5వ తేదీన మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జరిగే గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి గిరిజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ కోరారు. సోమవారం మాచర్ల మండలంలోని చింతలతండా, అనుపు చెంచుకాలనీ, బీకేపాలెం చెంచుకాలనీ, బ్రహ్మానందపురం తండా, కొత్తూరులోని తండా, ఏడోమైలు, ఏకోనాంపేట గ్రామాల్లో మేరాజోత్ హనుమంతునాయక్ గిరిజనులను కలిసి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత గిరిజనుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్క గిరిజనుడు కృషి చేయాలని కోరారు. గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సభావత్ రవి నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ బ్రహ్మం నాయక్, సర్పంచులు రమావత్ మాధ్యా నాయక్, లచ్చునాయక్, కేతావత్ శ్రీను నాయక్, ఏకోనాంపేట ఎంపీటీసీ కేతావత్ కేలానాయక్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ డిస్ట్రిక్ట్ కమిటీ మెంబర్ నూన్సావత్ రంగా నాయక్, శ్రీను నాయక్, గిరిజన నాయకులు రమావత్ బాలాజీ నాయక్, అంజనీ కుమార్ నాయక్, స్వతంత్ర నాయక్, పి రామునాయక్, కొర్రా శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కె. పాపయ్య

రెంటచింతల: మే 13 నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య అన్నారు. సోమవారం మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో ఆయన పర్యటించి ఎన్నికల ప్రవర్తన నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ తమ బృందం మే 13 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్ఠంగా అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. మండల ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండి, ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, సక్రమంగా వారి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతులను చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాహనాల్లో భారీగా నగదు, అక్రమ మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు తరలించడం నేరమని గుర్తుంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే వెంటనే ఎన్నికల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా సమాచారం పంపిస్తే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం క్షేత్రస్థాయిలో స్పందించి చర్యలు చేపడుతుందన్నారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో సోమవారం మృతి చెందిన కాండ్రకొండ రమాదేవి (35) కుటుంబానికి వైఎస్సార్ బీమా తొలి విడత ఆర్థిక సాయాన్ని గ్రామ ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. మట్టి ఖర్చుల కింద మంజూరైన రూ.10 వేలను గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, సర్పంచ్ ఇరికెదిండ్ల రమణలు రమాదేవి కుటుంబ సభ్యులకు అందించారు. వైఎస్సార్ బీమా కింద లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుందని మిగతా మొత్తం కూడా త్వరలో బాధిత కుటుంబానికి అందుతాయన్నారు. గత ప్రభుత్వ హయంలో రూ.30 వేలు మాత్రమే బీమా మొత్తం అందేదని పేర్కొన్నారు.